తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
శుక్రవారం
పేజీలు - 8



# విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

- **జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి..**

హనుమకొండ ప్రతినిధి ఏప్రిల్ 30 (జనం సాక్షి) :విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పేర్కొన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన జిల్లాలోని తొమ్మిది సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల బాలికలు, బాలుర విద్యార్థులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. మడికొండ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థిని కె. అలేఖ్య 571 మార్కులు సాధించి జిల్లాలో ప్రథమ స్థానం సాధించగా, కలెక్టర్ ఆమెకు శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల పదో తరగతి ఫలితాలు, ఉత్తీర్ణత శాతం వంటి వివరాలను జిల్లా సమన్వయ అధికారి శ్రీమతి ఉమామహేశ్వరి మరియు పాఠశాలల ప్రిన్సిపాల్‌లు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ, ఇదే ఉత్సాహంతో మరింత ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. కష్టపడి చదివితే ఏ లక్ష్యాన్నైనా చేరుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్‌లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆగని పంటల ఆహుతి

## ఒకే రోజు 42 ఎకరాల్లో మొక్కజొన్న పంట దగ్ధం..!

- **కన్నీరు మున్నీరవుతున్న రైతులు**



**కుభీర్, ఏప్రిల్ 30 (జనంసాక్షి) :** నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలో అగ్ని ప్రమాదాలు రైతులకు ఆందోళనకు గురిచేస్తున్నాయి. గురువారం ఒకేరోజు 42.34 ఎకరాల్లో మొక్కజొన్న పంటలు దగ్ధమయ్యాయి. కుభీర్ మండలంలోని దార్ కుభీర్, పార్డి(కె),నిగ్వ గ్రామ శివారులో మధ్యాహ్నం ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో గమనించిన రైతులు మంటలు ఆర్పే ప్రయత్నం చేయగా ఫలితం లేకుండా పోయింది.

వార్త మెయిన్ 3లో

# పేదల సమస్యలపై పోరాడే యోధుడు శ్రీనివాసరావు

- **ఘనంగా తక్కళ్ళపల్లి శ్రీనివాసరావు ఆత్మీయ అభినందన సభ..**



హనుమకొండ ప్రతినిధి ఏప్రిల్ 30 (జనం సాక్షి) : పేదల సమస్యలపై నిరంతరం పోరాడే యోధుడు తక్కళ్ళపల్లి శ్రీనివాసరావు అని పలువురు వక్తలు కొనియాడారు. హనుమకొండ వికాస్ నగర్ కాలనీలో గురువారం సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ళపల్లి శ్రీనివాసరావు ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. మేడే సందర్భాన్ని పురస్కరించుకుని కాలనీలో ఏర్పాటు చేసిన ఈ అభినందన సభకు ఇనుగాల ఇంద్రసేనా రెడ్డి అధ్య క్షత వహించగా పలువురు కాలనీ ప్రముఖులు పాల్గొని శ్రీనివాసరావు సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నల్ల సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పేదలకు సేవ చేయడంలో కమ్యూనిస్టులు ముందుంటారని అన్నారు. ప్రజలకు ఎక్కడ ఏ సమస్య ఎదురైనా కమ్యూనిస్టులే నిలబడుతారని చెప్పారు. కమ్యూనిస్టు పార్టీలో పనిచేయడం అంటే త్యాగాలతో కూడుకున్న పని అన్నారు. అలాంటి పార్టీలో అంచెలంచెలుగా ఎదిగిన శ్రీనివాసరావు రాష్ట్ర సహాయ కార్యదర్శి కావడం గర్వకారణం అన్నారు. కమ్యూనిస్టులు రక్త సంబంధం కంటే వర్గ సంబంధమే గొప్పదని బావిస్తారని అన్నారు. శ్రీనివాసరావు విద్యార్థి దశలోనే ఏఐఎస్ఎఫ్ లో చేరి సమస్యలపై ఉద్యమాలు నిర్వహిస్తూ రాష్ట్ర పార్టీ సహాయ కార్యదర్శిగా ఎదిగారని కొనియాడారు. ఇంకా పలువురు కాలనీ ప్రముఖులు మాట్లాడుతూ శ్రీనివాసరావు తమ కాలనీలో నివాసం ఉండటం కాలనీకి గర్వకారణం అన్నారు. ఆయన ఏ స్థాయిలో ఉన్నా తమ కాలనీ అభివృద్ధి కోసం తన సహాయ సహకారాలు ఎల్లవేళలా అందించాలని కోరారు. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, చైతన్య దంపతులను పూలమాలలు, మెమెంటోతో వికాస్ నగర్ కాలనీ వాసులు కాలనీ అభివృద్ధి కమిటీ తరుపున ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వికాస్ నగర్ కాలనీ అధ్యక్షులు పులి వీరారెడ్డి, పరపతి సంఘం అధ్యక్షులు ఎస్ వి. పాపారావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు బంక సంపత్, కాలనీ ప్రముఖులు బాసెట్టి మల్లయ్య, రాంచందర్, హరి కిషన్, విజయ్ పాల్ రెడ్డి, కుమారస్వామి, ఈశ్వరయ్య, ఎం. శేఖర్, లక్ష్మి, మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి,సిపిఐ హనుమకొండ, వరంగల్ జిల్లాల కార్యదర్శులు కర్రె బిక్షపతి, ఎస్ కే. బాష్ మియా, నాయకులు ఆదరి శ్రీనివాస్, సిరబోయిన కరుణాకర్, తోట బిక్షపతి, ఎన్. రాజమౌళి, మోతె లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మక్కల కొనుగోళ్లలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

- **గోదాముల నిల్వ సామర్థ్యం, మక్కల దిగుబడి పై ఎమ్మెల్యేకు అవగాహన లేదు**
- **నామమాత్రంగా కొనుగోలు కేంద్రాల ఏర్పాటు**
- **నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



**నల్లబెల్లి, ఏప్రిల్ 30 (జనంసాక్షి):** మక్కల కొనుగోళ్లలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విమర్శించారు. గురువారం మండలంలోని గుల్లపాడ్ గ్రామంలో గల ఎస్ డబ్ల్యూ సి గోదాములను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పెద్ది మాట్లాడుతూ మక్కల దిగుబడి, గోదాముల నిల్వ సామర్థ్యం పై ఎమ్మెల్యేకు అవగాహన లేదని ఆరోపించారు. మక్క రైతులు తిరుగుబాటు చేస్తారనే ఉద్దేశంతోనే నామమాత్రంగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారని అన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో 90 వేల ఎకరాలలో మొక్కజొన్న పంట సాగు చేస్తే కేవలం ఆరు కొనుగోలు కేంద్రాలనే ప్రారంభించడం బాధాకరమన్నారు. మక్కల దిగుమతులు కాక రోజుల తరబడి రైతులు గోదాముల వద్ద పడికాపులు కాస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. దీనికి పూర్తి బాధ్యత ఎమ్మెల్యే, సంబంధిత అధికారులదేనని ఉద్ఘాటించారు. మక్కల కొనుగోళ్లు, దిగుమతులు వేగవంతం చేయకపోతే రైతులతో కలిసి ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సారంగపాణి, మండల నాయకులు కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, గందె శ్రీనివాస్ గుప్తా, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలి

### ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధ




**చెన్నారావుపేట, ఏప్రిల్ 30 ( జనం సాక్షి):** పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ రాద అన్నారు. గురువారం ఐసిడిఎస్ చెన్నారావుపేట సెక్టార్ ఆధ్వర్యంలో మండలంలోని కోనాపురం గ్రామంలో చైల్డ్ సేఫ్టీ కిషోర్ బాలికలకు సైబర్ క్రైమ్ బాలల రక్షణ ఆధునిక పరిజ్ఞానం కోసం వాడే సెల్ ఫోన్లు సైబర్ క్రైమ్ వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. తల్లిదండ్రులు వీటిపై అప్రమత్తంగా ఉంటూ తమ పిల్లల నడవడికను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. అంతేకాక పిల్లల ప్రవర్తన పట్ల మార్పు కనిపిస్తే వెంటనే స్పందించాలన్నారు. అదేవిధంగా అడాప్షన్ డ్రైవ్ పోస్టర్ కేర్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మండల నరసింహ రాములు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా సీఎం సహాయ నిధి

### లబ్ధిదారుడికి సీఎం సహాయనిధి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే నాగరాజు



**హనుమకొండ ప్రతి నిధి ఏప్రిల్ 30 (జనం సాక్షి)** :ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నిరుపేదలకు వైద్య సహాయం అందించడం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పాలనకు నిదర్శనమని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. గురువారం హనుమకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ పరిధికి చెందిన నమాసాని నాగరాజు అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందగా, సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ నిధి నుంచి రూ. 1,73,950 (ఒక లక్ష డెబ్బై మూడు వేల తొమ్మిది వందల యాభై రూపాయలు) మంజూరు చేయగా, ఆ చెక్కును ఎమ్మెల్యే నాగరాజు లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా చేసుకుని పనిచేస్తోందన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని వ్యాధులు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదల వైద్య ఖర్చులకు సీఎం సహాయ నిధి ద్వారా తగిన ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంతో మంది పేదల ప్రాణాలు సీఎం సహాయ నిధి ద్వారా నిలబడుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ జన్ను శీభారాణి--అనిల్ కుమార్, కాంగ్రెస్ నాయకులు బుద్దె పెద్దన్న, బిజిలి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి



**నల్లబెల్లి, ఏప్రిల్ 30 (జనంసాక్షి):** ఉపాధి హామీ కూలీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎం సి పి ఐ యు మండల కార్యదర్శి దామ సాంబయ్య అన్నారు. ఉపాధి హామీ కూలీలకు వేతన బకాయిలు, మౌలిక వసతులు కల్పించాలని మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎం సి పి ఐ యు మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ మండలంలోని వందల మంది ఉపాధి హామీ కూలీలకు ఒక నెల వేతనం రాక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు లేక అనారోగ్యాల బారిన పడుతున్నారని తెలిపారు. మంచినీటి సౌకర్యం, టెంట్లు, వైద్య శిబిరాలను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. 15 రోజుల్లో నూతన పెన్షన్లు మంజూరు చేయాలన్నారు. లేనియెడల బాధితులతో కలిసి వరంగల్ కలెక్టరేట్ ఎదుట శాంతియుత ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎం సి పి ఐ యు మండల సహాయ కార్యదర్శి మార్త నాగరాజు, ఏఐ సిటియు జిల్లా కమిటీ సభ్యురాలు మార్త సుధ, నాయకులు శ్రీకాంత్, సంతోష్, మోహన్ రెడ్డి, రామ్ చందర్ పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద




**చెన్నారావుపేట, ఏప్రిల్ 30 ( జనం సాక్షి):** విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు. గురువారం మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో చిల్డ్రన్స్ పార్లమెంట్ బాల పంచాయతీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద, జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పార్లమెంట్ విధానాన్ని అనుకరించి చర్చలు, వివిధ సమస్యలపై అభిప్రాయ ాలను వ్యక్తం చేస్తూ ప్రజాస్వామ్య పద్ధతులను ప్రదర్శించారు. వివిధ రకాల సమస్యల గురించి ప్రస్తావించారు. వాటికి పరిష్కార మార్గాలను వెతికారు. లీడర్లుగా ఎదిగేందుకు దోహదమయ్యే అంశాలను గురించి చర్చించారు. 15 మంది విద్యార్థులతో బాల పంచాయతీ కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యార్థుల ప్రతిభను ఈ సందర్భంగా ప్రశంసించారు. చిన్న వయస్సులోనే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ చిల్డ్రన్స్ పార్లమెంట్ ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, బాధ్యతాయుత భావన పెరుగుతాయన్నారు. భారతదేశము ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని, భారత పార్లమెంటరీ విధానం ప్రపంచమం తటా ప్రశంసిస్తుందని ఈ వ్యవస్థను బలోపేతం చేయడం బాల పార్లమెంట్ ఉద్దేశం అని తెలిపారు. ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. 500 మార్కులకు పైగా పలువురు విద్యార్థులు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మండల స్థాయిలో ప్రభుత్వ విభాగంలో 530 మార్కులు పొందిన అక్షితను అభినందించారు. ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులంతా సహకరించాలని కోరారు. తల్లితండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని, అత్యున్నత అర్హతలు కలిగిన అన్ని వసతులు కలిగిన ప్రభుత్వ పాఠశాలలపై విద్యార్థుల తల్లిదండ్రులు సానుకూల ధోరణితో ఉండి తమ పిల్లల్ని చేర్పించాలని కోరారు. జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని భవిష్యత్తులో మంచి నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులతో ప్రజాస్వామ్య పద్ధతులను గురించి, పార్లమెంటరీ విధానం గురించి వివిధ రకాల కృత్యాలు చేయించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ, తహసిల్దార్ మహమ్మద్ ఆబిద్ అలీ, గ్రామ సర్పంచ్ చిలపాక అనిత మొగిలి, ఉప సర్పంచ్ మంతుర్తి అన్వేష్, ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ, వివిధ శాఖల అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్సి 2026 పరీక్ష ఫలితాలలో కివీ విద్యార్థుల ప్రభంజనం




**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 30 (జనం సాక్షి)**ఇటీవల విడుదలైన ఎస్ఎస్సి 2026 పరీక్షా ఫలితాలలో కివి పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అండర్ రైల్వే గేట్ ప్రాంతంలో అత్యధిక మార్కులు సాధించి మరోసారి నెంబర్ వన్ స్థానంలో నిలిచారని పాఠశాల ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి ప్రకటనలో తెలియజేశారు ఇందులో భాగంగా పాఠశాల ఆవరణలో అత్యధిక మార్కులు సాధించిన పూల మనోజ్ఞ 579 మార్కులు ,రాచర్ల లక్ష్మీ ప్రసన్న 578 మార్కులు పెయింటకర్ జశ్విత 575 మార్కులు శివరాత్రి అశ్విన్ కుమార్ 568, బూర అనుదీప్ 566 మార్కులు. బొల్లం యశ్వంత్ 554 బసవరాజు సహస్ర 553ఆకు తోట మేఘన 552 క్షీరసాగర్ సాహితి 550బోద్దని పావని 549 కోడం ఆరుప్యాంజలీ 548 జడల వైశాలిని 547 మార్కులు 500 కు పైగా మార్కులు 34 మంది విద్యార్థులు మరియు ప్రతి సబ్జెక్టులో 99 లేదా 100 మార్కులు సాధించి అండర్ రైల్వే గేట్ లోనే మొదటి స్థానంలో నిలిచిన ఈ విద్యార్థులను పాఠశాల యజమాన్యం వైస్ ప్రిన్సిపల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్ పాఠశాల డైరెక్టర్ దాసిరజని అధ్యాపక బృందం పూజారి మురళి కే శ్రీధర్ బి శాంతకుమారి జి రాకేష్ ఎం రమేష్ బాబు మరియు రజనీష్ ఇతర అధ్యాపక బృందం పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## ఎండలు తీవ్రంగా ఉన్నాయి ప్రజలు జాగ్రత్తగా ఉండాలి



### ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గుగులోత్ రవి

**మరిపెడ, ఏప్రిల్ 30(జనం సాక్షి)**మరిపెడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ఆధ్వ ర్యంలో వైద్య సిబ్బందితో నెలవారీ సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఆవరణలోని జరిగిన ఈ సమావేశంలో ప్రజారోగ్యంపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ, ఎండలు తీవ్రంగా ఉన్నాయని అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ఎండలో ఎటువంటి పని అయినా సరే ఉదయం సాయంత్రం వేళలో చేసుకోవాలని వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని నమోదైన గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సిబ్బందిని ఆదేశించారు. చిన్నారులకు టీకాలు వేయడంతో పాటు, గర్భాశయ క్యాన్సర్ నివారణకు ఇచ్చే హెచ్.పి.వి ( హెచ్ పి వి) వ్యాక్సిన్‌పై మహిళల్లో అవగాహన పెంచాలని సూచించారు. ఎన్.సి.డి (ఎన్ సి డి), టీబీ (టీబి) బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలన్నారు ముఖ్యంగా వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను క్షేత్రస్థాయిలో వివరించాలని ఏఎన్ఎంలకు సూచించారు. ఈ సమీక్షలో డాక్టర్ స్వామి, డాక్టర్ కిరణ్ సాగర్, సీహెచ్ఓ కమల, పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్, సూపర్వైజర్లు ఆచార్యులు, లక్ష్మి కుమారి, పల్లె దవాఖాన సిబ్బంది మరియు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి అజయ్ పథకాన్ని అమలు చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య



**మంచిర్యాల ప్రతినిధి , ఏప్రిల్ 30, జనంసాక్షి** ప్రధానమంత్రి అజయ్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసి లక్ష్యాలను సాధించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. గురువారం మంచిర్యాల జిల్లాలోని వేమనపల్లి మండలం నీల్వాయి, సంపుట, నగరం, బుయ్యారం గ్రామాలలో పర్యటించి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ అమలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి అజయ్ పథకంతో పాటు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. నీల్వాయి గ్రామంలో నిర్వహించిన జనగణన శిక్షణ తరగతులకు హాజరైె సిబ్బందికి అవసరమైన మార్గదర్శకాలు అందించారు. జనగణన ప్రక్రియను ఖచ్చితంగా, పారదర్శకంగా, సమగ్రంగా నిర్వహించాలని సూచించారు. సుంపుటం గ్రామపంచాయతీని సందర్శించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు అటవీ శాఖ అధికారుల వల్ల నిలిచిపోయిన అంశంపై విచారణ నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, అటవీ శాఖ అధికారి (ఎఫ్ఆర్ఓ), తహసీల్దార్‌తో చర్చించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. నగరం గ్రామపంచాయతీ నూతన కార్యాలయ భవనాన్ని సందర్శించి, పెన్షన్ లబ్ధిదారులు, బి పి ఓ, పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి గ్రామంలోని సంక్షేమ పథకాల అమలు పరిస్థితిని సమీక్షించారు. బుయ్యారం గ్రామపంచాయతీని సందర్శించి ఎస్‌సి కాలనీలో పి.ఎం. అజయ్ పథకం క్రింద చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. గ్రామంలో ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారికి అందుతున్న ప్రయోజనాల వివరాలు తెలుసుకున్నారు. పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి హామీ పథకం, స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలపై లబ్ధిదారులను వివరాలు అడిగి తెలుసుకుని, ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలని, ప్రభుత్వం అందిస్తున్న రుణాలు, రాయితీలు, ఇతర అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, త్రాగునీరు, డ్రైనేజ్ వ్యవస్థల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. పి.ఎం. అజయ్ పథకం కింద గుర్తించిన అభివృద్ధి పనులను సమయానికి పూర్తి చేసి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో డివిజనల్ పంచాయతీ అధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారి, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 30, (జనంసాక్షి )**వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని లక్షెట్టిపేట మండలం ఇటిక్యాల 1, తిమ్మాపూర్ గ్రామాలలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి సందర్శించారు. ఈ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... రైతు సంక్షేమం దిశగా ప్రభుత్వం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని తీసుకువచ్చే సమయంలో నిబంధన ప్రకారం మట్టి గడ్డలు, తప్ప, తేమ ఇతర నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం తూకం వేసిన తర్వాత ఆన్ లైన్ లో ట్రక్ షీట్ జనరేట్ చేయబడుతుందని, కొనుగోలు కేంద్రం, మిల్లుల టాగింగ్ ఆటోమేటిక్ గా అవుతుందని, ధాన్యం లారీ పక్కదారి పట్టకుండా జిపిఎస్ పరికరం బిగించబడి ఉంటుందని తెలిపారు. రైతు వివరాలను సిస్టం లో నమోదు చేసి ఆధార్ కార్డు ద్వారా వారి గుర్తింపును ధృవీకరించాలని, రైతు భూమి విస్తీర్ణం, పండించిన ధాన్యం వివరాలను సరి చూడాలని, ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండే విధంగా పరిశీలించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రైతుల బ్యాంకు ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని రైతులు ప్రభుత్వ నాణ్యత ప్రమాణాలకు లోబడి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు.అనంతరం మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి అవుట్ పేషెంట్ రిజిస్టర్, మందుల నిల్వలు, ల్యాబ్, వార్డులు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వేసవి దృష్ట్యా వడదెబ్బకు గురి కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. ఆసుపత్రి ఆవరణలో కొనసాగుతున్న పోస్టుమార్టం గది నిర్మాణ పనుల వివరాలు తెలుసుకొని త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం ఇంటర్వ్యూలు



**కాసిపేట, ఏప్రిల్ 30 :( జనం సాక్షి )**కాసిపేట మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక కోసం ఇంటర్వ్యూలు నిర్వహించారు. 12 యూనిట్లకు 68 మంది లబ్ధిదారులు రుణాల కోసం దరఖాస్తులు చేయగా అధికారులు ఇంటర్వ్యూలు చేశారు. సోలార్ పంప్ సెట్ ఒక్క యూనిట్,పాడి గేదలు 3 యూనిట్లు, ఈవీ త్రీ వీలర్ ప్యాసింజర్ 3 యూనిట్లు, ఈవీ టూ వీలర్ 5 యూనిట్లు కేటాయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ సింగ్, ఎంపీవో షేక్ సఫ్దర్ అలీ, తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ కైసర్ రాజ్, మండల వ్యవసాయ అధికారి చల్ల ప్రభాకర్, వెటర్నరీ డాక్టర్ సరిత, కార్యాలయ పర్యవేక్షకుడు లక్ష్మయ్య, సీనియర్ అసిస్టెంట్ ఆకుల లక్ష్మీ నారాయణ, ఏపీఎం రాజ్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ జూనియర్ అసిస్టెంట్ వంశీ కృష్ణ, జూనియర్ అసిస్టెంట్ కోదాది తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సైని సన్మానించిన సర్పంచులు కాంగ్రెస్ నాయకులు



**బచ్చన్నపేట ఏప్రిల్ 30 ( జనం సాక్షి):**కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ మొహమ్మద్ మసూద్ అద్వర్యం లో కొత్తగా వచ్చిన ఎస్ ఐ ఏ.శ్రీకాంత్ ను గురువారం ఘనంగా సన్మానించారు. అనంతరం ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ శాంతి భద్రతలకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఇజ్జగిరి రాములు, సర్పంచులు అల్వాల నర్సింగరావు. సిద్దినర్సమ్మ మల్లయ్య, జెరిపోతుల రాజు, గొడుగు రేణుక, బేజాడి సిద్దులు,కమలాకర్, నాయకులు బాలకిషన్, జంగిటి విద్యనాథ్. మొహమ్మద్ గౌస్,మల్లారెడ్డి, వెంకట్ రెడ్డి,దిడ్డిగ రమేష్,రాము, నర్సిరెడ్డి, దాతరపు నరేష్ యాదగిరి, శ్రీను,కొండయ్య, నరేష్, బుచ్చిరెడ్డి. రాజలింగం తదితరులు పాల్గొన్నారు

# రైతులు యూరియా రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలి

## వరంగల్ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త వై ప్రశాంత్



**చెన్నారావుపేట, ఏప్రిల్ 30 ( జనం సాక్షి ):** రైతులు యూరియా, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని వరంగల్ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ వై ప్రశాంత్ అన్నారు. గురువారం మండలంలోని లింగాపురం గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమంను ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖల ఆధర్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులు యూరియాను మోతాదుకు మించి వాడకూడదని రసాయనిక ఎరువులు విచక్షన రహితంగా వాడకుండా భూమిని సంరక్షించాలన్నారు.పచ్చిరొట్ట పైర్లు వేసుకోవాలని, రసాయన పురుగులు, తెగుళ్ల మందులను అవసరం మేరకు వినియోగించి నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు.మార్కెట్లో మంచి గిరాకీ ఉన్న వరి వంగడాల గురించి, సాగునీటిని ఆదా చేయాలని పంట మార్పిడి, సేంద్రియ వ్యవసాయం గురించి వివరించారు. అలాగే రైతులకు వ్యవసాయం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల పై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం సూక్ష్మ జీవశాస్త్ర విభాగం శాస్త్రవేత్త మానస మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం ప్రాముఖ్యత జీవన ఎరువుల వాడకం ఉపయోగించే విధానం కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గోపాల్ రెడ్డి, ఏఈఓ శశి కుమార్, వ్యవసాయ కళాశాల విద్యార్థులు కావేరి, సాహితి, రైతులు పాల్గొన్నారు.

# గో వదను నిషేధించాలి గోమాతను రాజ్యమాతగా ప్రకటించాలి

## తాసిల్దార్ కార్యాలయంలో వినతి




**మహదేవపూర్: ఏప్రిల్ 30 (జనంసాక్షి):** గోవాదను నిషేధించాలి గోమాతను రాజ్యమాతగా స్వీకరించి జాతీయ జంతువుగా ప్రకటించాలని గో రక్ష క్ ప్రచారకులు అందే భాస్కరాచారి, గో సంరక్షణ సమితి ఉమ్మడి మహదేవపూర్ మండల అధ్యక్షులు సూరంమహేష్ తో కలిసి మహదేవపూర్ తాసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ రాజబాబుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గో సేవ కోసం ప్రత్యేక చట్టం తేవాలని ఆవులను అక్రమ రవాణాచేసేవారికి గోహత్యకు పాల్పడే వారికి కఠినమైన శిక్షలు ఉండాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆవుల సంరక్షణ కోసం ప్రతి మండల కేంద్రంలో గోశాలలో ప్రభుత్వాలు నిర్మించాలని వాటి మీద కోసం 2 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయిస్తూ గ్రాసం మరియు నీరు నీడ వసతి కల్పించాలని వారు కోరినారు. ఈ మేరకు భారత రాష్ట్రపతి ప్రధానమంత్రి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తెలంగాణ ముఖ్యమంత్రి ఆయా మండలాల తాసిల్దార్ల ద్వారా సమర్పించిన వినతి పత్రాల్లో వారు కోరారు. ఈ కార్యక్రమంలో గో ప్రేమికులు రత్నం రవికుమార్ గుడిచర్ల లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి దుర్వినియోగంపై అవగాహన కార్యక్రమం




**కుంటాల, ఏప్రిల్ 29(జనం సాక్షి):**జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, జిల్లాలో నిర్వహిస్తున్న "గంజా గస్తీ" కార్యక్రమం లో భాగంగా కుంటాల మండలంలోని కల్లూరు గ్రామ శివారులో గంజాయి దుర్వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు గంజాయి వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కుంటాల ఎస్సై మాట్లాడుతూ, గంజాయి వినియోగం వల్ల యువత చెడు మార్గంలో వెళ్లే ప్రమాదం ఉందని, ఇది నేరాల పెరుగుదలకు దారితీస్తుందని హెచ్చరించారు. గంజాయి వాడకం, పెంపకం, రవాణా వంటివి చట్టరీత్యా నేరమని ఆయన స్పష్టం చేశారు. గంజాయికి సంబంధించిన నేర కార్యకలాపాలలో పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమం ప్రజలలో చైతన్యం తీసుకురావడానికి ఉద్దేశించబడింది. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బందితో పాటు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గంజాయి నిర్మూలనకు పోలీసులకు సహకరించాలని గ్రామస్తులకు సూచించారు. గంజాయి నిర్మూలనకు పోలీసు శాఖ చేపట్టిన ఈ కార్యక్రమం ప్రజల మద్దతుతో విజయవంతం అవుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. యువతను గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నొక్కి చెప్పారు.

## నేరాల నియంత్రణకే తనిఖీలు :తాండూర్ సీఐ దేవయ్య



**తాండూర్, ఏప్రిల్ 30( జనం సాక్షి)**శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా తాండూర్ సీఐ దేవయ్య ఆధ్వర్యంలో గురువారం రోజున అచలాపూర్ గ్రామంలో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు,ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూసైబర్ మోసాలు మరియు సోషల్ మీడియా విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,తెలియని లింకులు ఓపెన్ చేయకూడదని, ఓటీపీలు మరియు బ్యాంకు వివరాలను ఎవరితోనూ పంచుకోకూడదని సూచించారు. ఫేక్ కాల్స్,ఫిషింగ్ సందేశాలు,సోషల్ మీడియా మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని అవగాహన కల్పించారు నేరాల నియంత్రణ కొరకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయని ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని కావున ప్రతి ఒక్కరు వాటిని తమ పరిధిలో అమర్చుకోవాలని ప్రధానకూడళ్లతోపాటు ప్రతి ఇంటి పరిసర ప్రాంతాల్లో ప్రతి ఒక్కరూ పెట్టుకోవడం ద్వారా ఏదైనా దొంగతనాలు జరిగినప్పుడు దొంగలను పట్టుకోవడానికి ఈ సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అదేవిధంగా వ్యవసాయ సీజన్ ప్రారంభ నేపథ్యంలో నకిలీ విత్తనాలు ఎవరు వాడరాద ని వాటివల్ల పంట నష్టం జరిగిన కూడా ప్రభుత్వ నుండి ఎలాంటి రుణం కూడా వర్తించవన్నారు .గ్రామంలో ఎక్కడైనా నకిలి పత్తి విత్తనాలు అమ్ముతున్నట్లుగాని రైతుల పొలాల్లో పెడుతున్నట్లుగాని సమాచారం అందితే తమకు తెలియజేయాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. అదేవిధంగా మైనర్ పిల్లలకు మోటారు వాహనాలను ఇవ్వరాదని ద్విచక్ర వాహనంపై ముగ్గురు వెళ్లరాదని ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకూడదని ప్రతి ఒక్క వాహనదారుడు మద్యం సేవించకుండా వాహనాలను నడపాలని తమ సిబ్బంది ప్రతిరోజు తనిఖీలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు గ్రామంలో అసాంఘిక శక్తులకు ఎవరు తావివ్వద్దని అపరిచిత వ్యక్తులు కనబడితే తమకు సమాచారం అందించాలన్నారు .వేసవి నేపథ్యంలో విహారయాత్రకు వెళ్లేవారు కానీ ఇంటి బయట నిద్రించే సమయంలో ఇంట్లో విలువైన వస్తువులను, నగదు సొమ్మును ఉంచుకోకూడదని బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాలన్నారు. యువత ఆన్లైన్ గేమ్ లకు దూరంగా ఉండాలని మత్తు పదార్థాలైన గంజాయి లాంటి వాటికి దూరంగా ఉండాలని ప్రతి ఒక్క యువత శ్రద్ధగా చదువుకొని తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా మంచి ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడాలని కోరారు . శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు . అనంతరం కమ్యూనిటీ కార్యక్రమంలో భాగంగా తనిఖీ సమయంలో పట్టుబడిన వాహనాలకు జరిమానా విధించడం జరిగింది ..ఈ కార్యక్రమంలో తాండూర్ ఎస్ఐ ప్రసాద్,ఎస్ఐ సౌజన్య (మాదారం), ఎస్ఐ కోటేశ్వర్ (భీమిని), ఎస్ఐ భాస్కర్ రావు (కన్నేపల్లి) మరియు సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్పంచ్ అభినందనలు



**కుంటాల , ఏప్రిల్ 29 (జనం సాక్షి):** పెంచికల్ పహాడ్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 2025–26 విద్యా సంవత్సరంలో చదివిన విద్యార్థులు, పదవ తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన ందుకు గాను వారిని గ్రామ సర్పంచ్ హిమ్మత్ రావు పటేల్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాములు కూడా పాల్గొన్నారు. ఉత్తీర్ణులైన విద్యార్థులను వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ విజయం విద్యార్థుల కృషికి, తల్లిదండ్రుల ప్రోత్సాహానికి నిదర్శనమని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా, ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎల్లన్న గారు మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలంటే ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా చదవడం అలవాటు చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సాధించి, సమాజానికి సేవ చేయాలని ఆయన విద్యార్థులకు పిలుపునిచ్చారు. గ్రామానికి చెందిన పలువురు విద్యార్థులు వివిధ పాఠశాలల్లో పదవ తరగతి పరీక్షలు రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించినట్లు సమాచారం. ఈ ఫలితాలు గ్రామంలో సంతోషాన్ని నింపాయి. విద్యార్థుల విజయానికి గ్రామస్తులు కూడా ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్తో పాటు వీడీసీ సభ్యులు యోగిత ఎఎ కూడా పాల్గొన్నారు. విద్యార్థుల భవిష్యత్ ప్రణాళికలపై వారు చర్చించారు. గ్రామంలో విద్యాభివృద్ధికి మరిన్ని చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు.

## పిల్లల్లో సమస్యలపై అవగాహన

- నాయకత్వ లక్షణాలను పెంచడం కోసమే బాలల గ్రామ సభలు
- జిల్లా సంక్షేమాధికారి ఈపి ప్రేమలత



**ములుగు ప్రతినిధి,ఏప్రిల్ 30(జనంసాక్షి).**గురువారం జిల్లాలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె ఓంకార్ పర్యవేక్షణలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక (99 రోజు ప్రత్యేక కార్యాచరణ)లో బాలల సంక్షేమ వారోత్సవాలలో భాగంగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా బాలల గ్రామ సభలను నిర్వహించడం జరిగిందని జిల్లా సంక్షేమ అధికారిణి ఈపి ప్రేమలత ఒక ప్రకటనలో తెలిపారు. మహిళాభివృద్ధి ఒ శిశు సంక్షేమ శాఖ పరిధిలోని జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్, మహిళా సాధికారత కేంద్రం, సఖీ మొదలైన విభాగాల సిబ్బంది ఈ కార్యక్రమాలను పంచాయతీరాజ్ శాఖ, మండల మరియు గ్రామస్థాయి అధికారుల సహకారంతో విజయవంతంగా నిర్వహించారని అన్నారు. ఈ సందర్భంగా బాలల గ్రామ సభలను నిర్వహించడం ద్వారా బాలలు తమ అభివృద్ధికి నిర్ణయాలు తీసుకునే కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం వారికి ఉంటుందని, తద్వారా వారిలో తమ సమస్యలపై నిర్భయంగా మాట్లాడే సామర్థ్యం పెరుగుతుందని అన్నారు. ఈ సభల్లో పాల్గొని మాట్లాడడం ద్వారా పిల్లల్లో నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. బాలలు తమ సమస్యను తామే ఎలా పరిష్కరించుకోవాలనే విషయంపై స్పష్టత వస్తుందని అన్నారు.జిల్లా పంచాయతీ శాఖ సమన్వయంతో నిర్వహించిన ఈ బాలల గ్రామ సభల్లో ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, గ్రామ పంచాయతీ పాలక సభ్యులు, గ్రామ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, బాలలు వారి తల్లిదండ్రులు, గ్రామస్థులు హాజరు అయ్యారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఈ రోజు 132 గ్రామ పంచాయితీల్లో బాలల గ్రామ సభలు నిర్వహించగా, ఆయా గ్రామాల్లోని బాలబాలికలు, వారి తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు ఈ బాలల గ్రామ సభల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు.

## ఫెర్టిలైజర్ డీలర్లు నిబంధనలు పాటించాలి

### తహసీల్దార్ సుభాష్ చందర్



**బోథ్, ఏప్రిల్ 30(జనంసాక్షి)**విత్తన ఎరువుల డీలర్లు ప్రతి ఒక్కరు నిబంధనలను అతిక్రమించి విక్రయాలు జరిపితే లైసెన్సులు రద్దు చేస్తామని బోథ్ తహసీల్దార్ సుభాష్ చందర్ మండల వ్యవసాయ అధికారి రవితేజ హెచ్చరించారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో విత్తన, ఎరువుల డీలర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ లైసెన్సులు, స్టాక్ బోర్డు, ధరల పట్టికలు ప్రతి షాపు లో ఏర్పాటు చేయాలని డీలర్లకు సూచించారు. రైతులకు సంతకం చేసిన బిల్లులను అందించాలని కాల పరిమితి దాటిన సరుకులు దుకాణాల్లో ఉంచకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపా రు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సూరజ్, ఏఈఓలు డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీల రక్షణ చట్టాలపై అవగాహనా సదస్సులు ఏర్పాటు చేయాలి

### మానుకోట జేఏసీ కన్వీనర్,తుడుందెబ్బ జిల్లా నాయకులు కొట్టెం ముఖర్జీ



**గూడూరు,ఏప్రిల్30(జనంసాక్షి):**ఆదివాసీల రక్షణ చట్టాలపై అవగాహనా సదస్సులు ఏర్పాటు చేయాలనీ మహబూబాబాద్ జేఏసీ జిల్లా కన్వీనర్,తుడుందెబ్బ జిల్లా నాయకులు కొట్టెం ముఖర్జీ అన్నారు.మహబూబాబాద్ జిల్లాలో సబ్ కలెక్టర్ గా విధులు నిర్వర్తించి,ఇటీవల ఏటూరునాగారం ఐటిడిఏ పిఓ గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన లెనిన్ వత్సల్ టోప్పో ను తుడుందెబ్బ జాతీయ ఉపాధ్యక్షులు పొడెం బాబు,ములుగు జిల్లా అధ్యక్షులు నల్లబోయిన లక్ష్మణరావు ఆధ్వర్యంలో మహబూబాబాద్ జేఏసీ కన్వీనర్,తుడుందెబ్బ జిల్లా నాయకులు కొట్టెం ముఖర్జీ సమక్షంలో మంగళవారం తన ఛాంబర్ లో మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి,శాలువాతో ఘనంగా సన్మానించిన ఆదివాసీ నాయకులు.అనంతరం వారు మాట్లాడుతూ ఆదివాసీల పట్ల మంచి స్నేహభావంతో కలసి మెలసి ఆదివాసీలకు మంచి సేవలు అందించాలని,ఆదివాసీల రక్షణ చట్టాలపై అవగాహనా సదస్సులు ఏర్పాటు చేసి,విద్య రంగాన్ని అన్ని విధాలుగా తీర్చి దిద్దాలని,విద్య,ఉద్యోగ, ఉపాధి రంగాలలో ఆదివాసీలకు పెద్ద పీట వేసి,వారి అభివృద్ధికి దోహద పడాలని కోరారు. ఈకార్యక్రమంలో ములుగు జిల్లా కార్యదర్శి శోభన్ బాబు, ఏటూరునాగారం మండల బాధ్యులు పాపారావు,తదితరులు పాల్గొన్నారు.

# స్వీయ గణనకు ప్రజలు సహకరించాలి

## కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె హరిత.



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30(జనంసాక్షి ):** ప్రతిష్టాత్మకంగా ఉన్న ఇండ్ల గణన కు ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ కె .హరిత కోరారు. గురువారం కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశానికి అదనపు కలెక్టర్ డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల,ఆర్డీవో లోకేశ్వరరావు కలసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇండ్ల గణన కార్యక్రమంలో భాగంగా ప్రతి పౌరులు పాల్గొని తమ యొక్క ఇంటి వివరాలను స్వయంగా నమోదు చేసుకోవాలని కోరారు. సాధారణ ప్రజలు సైతం స్వీయ గణనలో పాల్గొనే విధంగా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. తమ ఇంటి యొక్క వివరాలను నమోదు చేసే సమయంలో ఏదైనా తప్పులు దొర్లితే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రతి ఇంటికి ఎన్యూమరేటర్లు వచ్చి పరిశీలిస్తారని తెలిపారు.వేసవి నేపథ్యంలో జాగ్రత్త పడాలి.వేసవి కాలం నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా పడాలని సూచించారు. ఎన్ఆర్ఈజీఎస్ కూలీలు ఉదయం 10:00 లోపు పనులు పూర్తిచేసుకుని ఇండ్లకు చేరుకోవాలని తెలిపారు. పని ప్రదేశాలలో కూలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున మధ్యాహ్న సమయంలో ప్రజలు బయట తిరగవద్దని వృద్ధులు,చిన్నారులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఇంధన సరఫరాలో ఇబ్బందులు లేవు.జిల్లాలో పెట్రోల్ ,డీజిల్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవని కలెక్టర్ తెలిపారు. సోషల్ మీడియాలో వస్తున్న వాటిని నమ్మి అవసరానికి మించి ఇంధనం కొనుగోలు చేసేందుకు ప్రజలు ప్రయత్నించవద్దని తెలిపారు. జిల్లాకు రావలసిన సరుకు సకాలంలో వస్తుందని తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు.నకిలీ విత్తనాలపై ప్రత్యేక నిఘా.జిల్లాలో నకిలీ పత్తి విత్తనాల విక్రయాలపై ప్రత్యేకంగా పెట్టినట్లు కలెక్టర్ తెలిపారు. రైతులు హెచ్డి నిషేధిత పత్తి విత్తనాలను కొనుగోలు చేసి మోసపోవద్దని సూచించారు. అక్రమార్కులు హెచ్డి పత్తి విత్తనం ద్వారా ఖర్చు తగ్గుతుందని రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని, అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. రైతులు కొనుగోలు చేసే విత్తనాలు, ఎరువులు ,మందులకు సంబంధించి తప్పకుండా రసీదులు తీసుకోవాలని సూచించారు. నిబంధనల ప్రకారం డీలర్లు వ్యవహరించాలని ఇప్పటికే ఆదేశించడం జరిగిందని తెలిపారు. నకిలీ పత్తి విత్తనాలపై ప్రత్యేకంగా టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయడంతో పాటు సంబంధిత అధికారులు తనిఖీలు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎరువులు కొనుగోలు చేసే రైతులకు ఇతర మందులను అంటగట్ట వద్దని ఇప్పటికే డీలర్లను ఆదేశించినట్లు వివరించారు.ధాన్యం సేకరణకు అని ఏర్పాట్లు పూర్తి.జిల్లా వ్యాప్తంగా ధాన్యం సేకరణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో రబి సీజన్ కు సంబంధించి 34 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. సన్న రకాలకు ధర 2389,సాధారణ రకాలకు ధర 2360 క్వింటాలకు నిర్ణయించడం జరిగిందని తెలిపారు. దీంతోపాటు సన్న రకం వడ్లకు క్వింటాలకు 500 రూపాయల బోనస్ చెల్లించడం జరుగుతుందని పేర్కొన్నారు. లోడ్ చేసిన వాహనం వివరాలతో పాటు మిల్లు వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో నమోదు చేయడం జరుగుతుందని వివరించారు.లోడ్ చేసిన వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ అమర్చడం జరుగుతుందని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలను సమకూర్చినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటి ,ఇళ్ల గణన మాస్టర్ ట్రేనర్ కాంపల్లి ఉషన్న తదితరులు పాల్గొన్నారు.

## బొలెరో వాహనం ఢీకొని ఫారెస్ట్ అధికారులకు తీవ్ర గాయాలు

**ఒకరి పరిస్థితి విషమం, ఎంజీఎం, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు**



**పలిమెల, : ఏప్రిల్ 30 (జనం సాక్షి )**ద్విచక్ర వాహనంపై వెళు తున్న ఇద్దరు అటవీ శాఖ బీట్ అధికారులకు బొలెరో వాహనం ఢీకొట్టడంతో, చంద్రశేఖర్ శ్రీకాంత్ అనే ఇద్దరు ఫారెస్ట్ బీట్ అధికారులు తీవ్ర గాయాల పాలై, ఒకరి పరిస్థితి విషమంగా మారింది. ఈ సంఘటన, గురువారం రోజు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని, పలిమెల మండలంలోని లెంకలగడ్డ వద్ద చోటుచేసుకుంది. ఫారెస్ట్ అధికారుల ద్విచక్ర వాహనానికి బొలెరో వాహనం ఢీకొట్టడం జరిగిన సంఘటన పై పలు విధమైన అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.వివరాల్లోకి వెళితే, జయశంకర్ జిల్లా ఉమ్మడి మహాదేవపూర్ మండలంలోని, పలిమెల మండలంలోనిలెంకలగడ్డ గ్రామం వద్ద, పలిమెల అటవీ శాఖకు సంబంధించిన చంద్రశేఖర్ మరియు శ్రీకాంత్ అనే ఇద్దరు బీట్ ఆఫీసర్లు, కొత్తగా బాధ్యతలు తీసుకొని కొన్ని రోజులు మాత్రమే జరుగుతుంది. ఇది క్రమంలో గురువారం రోజు ఇద్దరు బీట్ ఆఫీసర్లు, లెంకలగడ్డ అటవీ ప్రాంతం, ఇన్స్పెక్షన్ కొరకు వెళుతున్న క్రమంలో ఈ సంఘటన చోటు చేసుకోవడం జరిగిందని తెలుస్తుంది. ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరు బీట్ ఆఫీసర్లకు తలపై తీవ్రంగా గాయాలు కావడంతో, ఒక బీట్ ఆఫీసర్ కు తల తో పాటు ముక్కు భాగం అలాగే చెవుల నుండి రక్తస్రావం కలగడంతో, మెరుగైన చికిత్సకు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించడం జరిగింది. అలాగే మరో బీట్ ఆఫీసర్ కు జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. అటవీ శాఖ ఇన్స్పెక్షన్ కు వెళ్తున్న అధికారుల ద్విచక్ర వాహనానికి ఒక బొలెరో వాహనం ఢీకొట్టడం, జరిగిన సంఘటన పై మండల వాసులు అనుమానాలు వ్యక్త పరుస్తున్నట్లు సమాచారం, అలాగే సమయానికి దేవుని దూతల వచ్చి, బీట్ అధికారులను మెరుగైన చికిత్స కొరకు పలిమెల పోలీస్ శాఖ మానవత్వాన్ని చాటుకుందని అభినందిస్తున్నారు మండల వాసులు.

## బొద్దుగొండలో చలివేంద్రం ప్రారంభం

**సర్పంచ్ బండ కృష్ణ**




**గూడూరు,ఏప్రిల్ 30(జనంసాక్షి):**ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాన్ని ప్రారంభించామని బొద్దుగొండ సర్పంచ్ బండ కృష్ణ తెలిపారు.గురువారం గూడూరు మండలం బొద్దుగొండ గ్రామంలోని బస్ స్టాప్ వద్ద గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ బండ కృష్ణ మాట్లాడుతూ ఎండ తీవ్రతలు విపరీతం కావడంతో బొద్దుగొండ గ్రామ పంచాయతీ లోని ప్రజలందరూ, గ్రామాలకు వచ్చి పోయే ప్రయాణికులకు మంచినీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆలోచనతో ఈ చలి వేంద్రాన్ని ప్రారంభించామని తెలిపారు. ఈ చలి వేంద్రంలో కుండలాల్లో మంచినీటిని పెట్టేందుకు నిత్యం ఒక స్విపరు ఉంటుందని,దీని వలన బొద్దుగొండ గ్రామ పంచాయతీలోని ప్రజలందరికి,బస్సు ప్రయాణికులకు,ఆటో ప్రయాణికులకు ఈ మంచినీటి సౌకర్యం ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈసందర్భంగా ప్రయాణికులు,గ్రామ ప్రజలు సర్పంచ్ కు, పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టే వెంకన్న,జీపి సిబ్బంది,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన జనగాని దీక్షిత

**అభినందనలు తెలిపిన జర్నలిస్ట్ జనగాని ప్రవీణ్ గౌడ్, సాతూరికిష్టయ్య**

**చిన్నారికి శాలువతో సన్మానం చేసిన ఓడి తెల యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్**



**జనం సాక్షి ఎల్కతుర్తి ఏప్రిల్ 30** పదవ తరగతి ఫలితాల్లో సెయింట్ థామస్ (అల్టిట్యూడ్ )స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. మండల స్థాయిలో మంచి ఫలితాలను సాధించారు. ఆల్టిట్యూడ్ పాఠశాల విద్యార్థిని జనగాని దీక్షిత 516 మార్కులు సాధించి మండలంలో అగ్రస్థానంలో నిలిచింది. విద్యార్థినీ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించడం పట్ల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఆనంద వ్యక్తం చేశారు. మంచి మార్కులు సాధించిన జనగాని దీక్షితను వోడితల యువసేన అధ్యక్షుడు ఐదవ వార్డ్ మెంబర్ చిట్టి గౌడ్, జర్నలిస్ట్ ప్రవీణ్, సురేష్ శాలువతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా చిట్టి గౌడ్ మాట్లాడుతూ క్రమశిక్షణ, కష్టపడే తత్వం విద్యార్థినిలను విజయమార్గంలో నడిపిస్తాయని భవిష్యత్తులో వారు ఎంచుకున్న రంగంలో రాణించి ఉన్నత స్థాయికి వెళ్లి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. పాఠశాల కరస్పాండెంట్ కార్తీక్ రావు మాట్లాడుతూ విద్యార్థుల విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రభ జర్నలిస్ట్ జనగాని ప్రవీణ్ గౌడ్, గౌడ సంఘం నాయకులు జనగాని సురేష్, తల్లిదండ్రులు రాజు,శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.

## పదివి విరమణ ఉద్యోగికి ఘన వీడ్కోలు పలికిన 5వ బెటాలియన్ సిబ్బంది



**గోవిందరావుపేట ఏప్రిల్. (జనం సాక్షి )..** చల్వాయి. 30.04.26.మినిస్ట్రీయల్ స్టాఫ్లో పనిచేస్తున్న 5వ బెటాలియన్కు చెందిన బిక్షపతి. (జూనియర్ అసిస్టెంట్ ) ఈ రోజు పదవి విరమణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా బెటాలియన్ కమాండెంట్ ఉన్నతధికారులు,సహచర సిబ్బంది, ఆయన సేవలను కొనియాడారు.బిక్షపతి. తన విధుల్లో నిబద్ధత, క్రమశిక్షణ. అంకితభావంతో సేవలందించి అందరి మన్ననలు పొందారు. ఆయన సేవలు బెటాలియన్ అభివృద్ధికి ఎంతో దోహదపడ్డాయని పలువురు పేర్కొన్నారు. కార్యక్రమంలో కమాండెంట్ కె. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, బిక్షపతి గారి కృషి, నైతిక విలువలు. సహచరులతో కలిసిమెలిసి పనిచేసే స్వభావం ఆదర్శప్రాయమని ప్రశంసించారు. భవిష్యత్తులో ఆయనకు ఆరోగ్యం, ఆనందం కలగాలని ఆకాంక్షించారు.చివరిగా, బిక్షపతి కి స్మారక చిహ్నం అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమం భావోద్వేగపూరితంగా సాగి అందరి హృదయాలను తాకింది.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు కిరణ్ కుమార్, సాయిబాబు, వెంకటేశ్వర్లు,అశోక్ ఇతర అధికారులు మరియు బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన ఏఎస్ఐ నరోత్తం రెడ్డికి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం



**ములుగు,ఏప్రిల్30(జనం సాక్షి):**-పోలీస్ డిపార్ట్మెంట్లో తమ 36 సం.ల సర్వీస్ పూర్తి చేసుకుని గురువారం రోజున పదవీ విరమణ చేసిన పస్ర పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ నరోత్తం రెడ్డి కి జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయం లో ములుగు జిల్లా ఎస్పీ కేకాన్ సుధీర్ రామ్నాథ్ శాలువా కప్పి, జ్ఞాపికను బహూకరించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కేకాన్ సుధీర్ రామ్నాథ్ మాట్లాడుతూ పస్ర పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ నరోత్తం రెడ్డి పోలీస్ డిపార్ట్మెంట్లో సుదీర్ఘంగా సేవలందించి సర్వీస్ పూర్తి చేసుకుని ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని శుభాకాంక్షలు తెలియజేశారు.పోలీస్ విభాగంలో సుధీర్ఘ కాలంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు పోలీస్ కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చుని అన్నారు “ప్రతి ఉద్యోగికి జీవితంలో రిటైర్ మెంట్ అనేది ఒక ముఖ్య ఘట్టమని,అది వారి జీవితంలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని అన్నారు.విధి నిర్వహణలో పగలనక,రాత్రనక, పండగల సమయంలో భార్యా,పిల్లలకు దూరంగా ఉండి విధులు నిర్వహించినారు.పదవి విరమణ చేసిన పోలీసులు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ములుగు డిఎస్పి రవీందర్,ఎస్బి ఇన్స్పెక్టర్ శంకర్, ఆర్ఐ వెంకటనారాయణ,పస్ర ఎస్ఐ తాజుద్దీన్,పదవి విరమణ పొందిన నరోత్తం రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మక్కలు కొనుగోలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం

## నెల రోజులవుతున్న ఎక్కడి మక్కలు అక్కడే

### తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ (లిబరేషన్) ధర్నా



**పాలకుర్తి, ఏప్రిల్ 30(జనంసాక్షి)** నెల రోజులుగా మార్కెట్ లో పోసిన మక్కలు కొనుగోళ్లు లేక. ఎక్కడి మక్కలు అక్కడే నిలిచిపోవడంతో గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ (లిబరేషన్) ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు ధర్నాకు దిగారు. సుమారు గంటపాటు కార్యాలయం ఆవరణలో రైతులతో కలిసి బైఠాయించారు. కార్యాలయం సిబ్బందిని అధికారులను లోపలికి వెళ్లకుండా అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గుమ్మడిరాజుల సాంబయ్య మాట్లాడుతూ నెలరోజుల నుంచి మక్కజొన్నలు తీసుకొచ్చి వ్యవసాయ మార్కెట్ లో పోస్తే అధికారులు కొనుగోళ్లు చేయకపోవడంతో రైతులు రాత్రిళ్లు కూడ మార్కెట్ లోనే నిద్రిస్తున్న పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గన్నీ బ్యాగులు లేవని జిల్లా అధికారులకు పలు మార్లు విజ్ఞప్తి చేసిన ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. ఇప్పటి వరకు 77 వేల బస్తాలు కాంటాలు పెట్టారని ఇంకా 30 వేల క్వింటాళ్ల పైగా మక్కజొన్నలు కొనుగోళ్లు లేకపోవడంతో మార్కెట్లో నిలిచిపోయాయని ఆవేదనతో వ్యక్తం చేశారు. ధర్నా చేస్తున్న విషయం తెలుసుకున్న స్టేషన్ ఆర్డీవో డీ.ఎస్ వెంకన్న తహసీల్దార్ సరస్వతికి ఫోన్ చేసి మార్కెట్లో ఏం జరుగుతుంది ? ఎందుకు మక్కలు కొనుగోలు చేస్తలేరని సంఘటన స్థలానికి విచారణ చేపట్టాలని ఆదేశించారు. వెంటనే తహసీల్దార్ సరస్వతీ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సందర్శిం చి మక్కలను ఎప్పటికప్పుడు కొనుగోలు చేయాలని ఆదేశించారు. వారి వెంట మాంకాళి శ్రీనివాస్.కొనకటి కలింగరాజు, పొన్నాల యాకయ్య, బక్క నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



**ఆత్మకూర్, ఏప్రిల్ 30 (జనం సాక్షి):** ఆత్మకూరు పేద ప్రజల ఆత్మగౌరవ ప్రతీకగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా చేం దుతోందని హనుమకొండ డిసిసి అధ్యక్షులు, వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అన్నారు. ఆత్మకూరు గ్రామంలో లబ్ధిదారుడు మంతుర్తి ఓదెలు నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం వేడుకకు హనుమకొండ డిసిసి అధ్యక్షులు కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ఓదెలు కుటుంబసభ్యులతో రిబ్బన్ కట్ చేపించి ఇంటిని ప్రారంభించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, గత ప్రభుత్వం పేదలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూసిందని, కానీ నేటి ప్రజా ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు ఇందిరమ్మ రాజ్యాన్ని స్థాపించి పేదలకు శాశ్వత నివాసాలను కల్పిస్తోందని పేర్కొన్నారు. ఇంటి నిర్మాణంలో దశలవారీగా నిధులు విడుదల చేస్తూ లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వివరిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి-రాజు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కార్యదర్శి కృష్ణంరాజు పై చర్యలు తీసుకోవాలి



**చెన్నారావుపేట, ఏప్రిల్ 30 ( జనం సాక్షి):** పంచాయతీ కార్యదర్శి దబ్బెట కృష్ణంరాజు పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఉప్పరపల్లి గ్రామ ఉపసర్పంచ్ మంతుర్తి అన్వేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా పంచాయతీ అధికారి కల్పన, డిఎల్పిఓ రాజీవ్ కుమార్, ఎంపీడీవో వెంకట సాయి శివానంద్, మండల పంచాయతీ అధికారి రామ్మోహన్ లకు ఫిర్యాదు చేసినట్లు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పరపల్లి పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న కృష్ణంరాజు ఇటీవల డిప్యూటేషన్ పై వర్ధన్నపేట మండలం బండవుతాపురానికి వెళ్లినట్లు తెలిపారు. అలాగే ఉప్పరపల్లి గ్రామ కార్యదర్శిగా సంగెం మండలం కృష్ణానగర్ గ్రామపంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న ఖలీల్ డిప్యూటేషన్ పై ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. కార్యదర్శి కృష్ణంరాజు ఇప్పటివరకు నూతన కార్యదర్శి ఖలీల్ కు చార్జ్ హ్యాండ్ ఓవర్ చేయడం లేదని దీంతో పరిపాలన మొత్తం ఎక్కడికి అక్కడ నిలిచిపోయిందన్నారు. దీంతో గ్రామస్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అదేవిధంగా గతంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టిన పనులకు సంబంధించిన బిల్లులపై సరైన ధ్రువీకరణ లేకుండానే సంతకాలు చేయాలని నాపై తీవ్రమైన ఒత్తిడి చేస్తున్నాడన్నారు. రూ. 4 లక్షల 50 వేల వరకు ఇంటి పన్నుల డబ్బులను ఎస్టీఓలో జమ చేయకుండా తన సొంతానికి వాడుకున్నాడని తెలిపారు. వెంటనే గ్రామపంచాయతీ కార్యదర్శి కృష్ణంరాజు చేసిన అక్రమాలు, నిధుల దుర్వినియోగం, అనుమానాస్పద బిల్లుల పై విచారణ జరిపి అతని పై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని నూతన కార్యదర్శి ఖలీల్ కు చార్జి హ్యాండ్ ఓవర్ చేసి గ్రామ పంచాయతీ పరిపాలన సవ్యంగా సాగే విధంగా చూడాలని కోరారు.

# విద్యా భారతి పాఠశాల విద్యార్థుల ప్రతిభ వెల్లివిరిసింది



**తాండూర్, ఏప్రిల్ 30(జనం సాక్షి)**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదలైన పదవ తరగతి 2026 ఫలితాలలో విద్యా భారతి పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి బెల్లంపల్లి నియోజకవర్గ స్థాయిలో టాపర్గా నిలిచినట్టు డైరెక్టర్ శరత్ ఒక ప్రకటనలో తెలియజేశారు, ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థి ఉమ్మెసబియా 583 మార్కులతో బెల్లంపల్లి అన్ని మండలాలలో టాప్ గా నిలిచింది. అదేవిధంగా న్ సహస్ర 578 మార్కులు, ఎం తరుణి 585 మార్కులు, కె అంజలి 575 మార్కులు, తపస్య రాఘవి 575 మార్కులతో మండల్ టాపర్గా నిలిచినట్లు తెలిపారు, అదేవిధంగా పాఠశాల చెందిన 79 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 100 శాతం ఫలితాలు సాధించినట్టు 32 మంది 550 పై గా, 32 మంది 500 మార్కులకు పైన సాధించినట్టు ఇది మన ప్రాంతానికి గర్వకారణం అని తెలిపారు. నిరంతర శ్రమతో క్రమశిక్షణతో ఈ ఫలితాలు సాధించినట్టు చెప్పారు,ఈ సందర్భంగా విద్యార్థులను వారి తల్లితండ్రులను సత్కరించారు. ఈ విజయానికి ఉపాధ్యాయులను మరియు విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ శరత్ కుమార్ అభినందించారు,ఈ కార్యక్రమములో డైరెక్టర్ సౌమ్య, ప్రిన్సిపాల్ సహాయ సరోజిని సిబ్బంది పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం చెల్లింపులు ఉంటాయి

## ఎంపిడిఓ రమేష్



**బోథ్, ఏప్రిల్ 29(జనంసాక్షి)**ఉపాధి హామీ పనుల్లో భాగంగా బుధవారం మండలంలోని బోథ్,మరియు పిప్పల్దరి గ్రామ పంచాయతీ పరిధిలో చేపడుతున్న పనులను బోథ్ ఎంపిడిఓ రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేసిన పనులకు నిబంధనల ప్రకారం చెల్లింపులు ఉంటాయని అలాగే మార్చి 19వ తేదీ వరకు కూలీ డబ్బులు తమ ఖాతాలో జమ అయ్యాయని మిగిలిన డబ్బులు కూడా త్వరలోనే తమ ఖాతాలో జమవుతాయని తెలియజేశారు.అలాగే ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో కూలీలు ఉదయం తొందరగా పనులకు వెళ్లి తిరిగి 10 గంటల లోపు ఇంటికి చేరుకోవాలన్నారు.కూలీలు పని చేసే చోట అన్ని వసతులు కల్పించాలన్నారు.కార్యక్రమంలో ఎపిఓ జగదేర్రావు, ఇసి మధుకర్, టీఏలు తదితరులు పాల్గొన్నారు.

# పౌరహక్కుల పై అవగాహన అవసరం

## తహసీల్దార్ సుభాస్ చందర్

**బోథ్, ఏప్రిల్ 30(జనంసాక్షి)**పౌర హక్కుల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ సుభాస్ చందర్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం లో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హక్కులకు ఎలాంటి భంగం కలిగిన చట్టపరమైన చర్యలు చేపట్టి హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు. కుల వివక్ష,అంటరానితనాన్ని, నిర్మూలించాలని అన్ని కులాలు వర్గాల వారు సోదరభావంతో మెలగాలని బోథ్ సర్పంచ్ అన్నపూర్ణ మహేందర్ అన్నారు.కార్యక్రమంలోవార్డుసభ్యులుగ్రామస్థులుతదితరులు పాల్గొన్నారు.





# ఎస్సి కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

**బెల్లంపల్లి, ఏప్రిల్ 30, (జనంసాక్షి)**బెల్లంపల్లి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఎస్సి కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. స్వయం ఉపాధి కోసం, రుణాల కోసం దరఖాస్తులు చేసుకోగా బ్యాంకు మేనేజర్లు, కమిటి సభ్యులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. బెల్లంపల్లి పట్టణానికి 30 యూనిట్లు మంజూరు అయ్యాయి. ఆన్లైన్ లో 156 మంది దరఖాస్తు చేసుకోగా 65 మంది హాజరయ్యారు. ఇంటర్వ్యూలో మున్సిపల్ కమీషనర్ జె సంపత్, చైర్ పర్సన్ దావా స్వాతి రమేష్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ రవి కుమార్, తెలంగాణ గ్రామీణ బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ ఎం రాజుకుమార్, తెలంగాణ గ్రామీణ బ్యాంకు బెల్లంపల్లి మార్కెట్ బ్రాంచ్ మేనేజర్ డి కిరణ్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బెల్లంపల్లి బ్రాంచ్ మేనేజర్ పి శేరిష్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కాల్ టెక్స్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ శ్రీకాంత్, హెచ్డిఎఫ్సి బెల్లంపల్లి బ్రాంచ్ మేనేజర్ కె దర్మేందర్, ఎస్సి -కార్పొరేషన్ జూనియర్ అసిస్టెంట్ టి వంశీ కృష్ణ, మెప్మా టీఎంసీ దుర్గయ్య పాల్గొన్నారు.

# పదవీవిరమణ అనంతరం సేవా కార్యక్రమాల్లో పాల్గొనండి: అదనపు డీసీపీ రవి



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 30 (జనం సాక్షి)**పదవీ విరమణ అనంతరం పోలీస్ సిబ్బంది సేవా కార్యక్రమాలకు సమయం కేటాయించాలని అదనపు డీసీపీ సూచించారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ విభాగంలో సుధీర్ఘకాలం విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారుల శనివారం ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. పదవీ విరమణ పొందిన వారిలో సబ్ ఇన్స్ స్పెక్టర్లు, రాజయ్య, జైపాల్, ఆర్.ఎస్.ఐ యాదయ్య, ఏ.ఎస్. ఐలు దాసరయ్య,బుచ్చయ్య, గోపాల్ రెడ్డి హెడ్ కానిస్టేబుల్ నరహరి వున్నారు.ఈ సందర్భంగా అదనపు డీసీపీ మాట్లాడుతూ సుధీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖ కు సేవాలందించిన పదవీవిరమణ చేస్తున్న అధికారులు నేటి తరం పోలీసులకు ఆదర్శంగా నిలుస్తారని. పదవీ విరమణ అనంతరం పోలీస్ సిబ్బంది ఆరోగ్యం పట్ల శ్రద్ద చూపాలని. పదవీ విరమణ తర్వాత ప్రభుత్వం నుండి అందే డబ్బు ను భవిష్యత్తు అవసరాలకు భద్రపర్చుకోవాలని అదనపు డీసీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు శ్రీనివాస్, సురేష్ కుమార్, ఏసీపీలు అనంతయ్య, సురేంద్ర,ఆర్. ఐలు స్పర్జన్ రాజ్,సతీష్ ,శ్రీనివాస్, ఆర్.ఎస్. ఐ శ్రావణ్ కుమార్ తో పాటు, ఇతర పోలీస్ సిబ్బంది, పదవీ విరమణ సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మే 2 నుండి మొక్కజొన్నలకు తాత్కాలిక కొనుగోలు నిలిపివేత

## మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయ శ్రీనివాస్



**నర్సంపేట ఏప్రిల్ 30 (జనం సాక్షి)**నర్సంపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్లో మే 2 నుండి మొక్కజొన్నల కొనుగోలు తాత్కాలిక నిలిపివేస్తున్నట్టు మార్కె ట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్. ఒక ప్రకటన తెలిపారు ఆయన మాట్లాడుతూ 1,30,000 బస్తాలు నిల్వ ఉన్నాయని ఆయన పేర్కొన్నారు అధి కంగా మొక్కజొన్న నిల్వలు వస్తున్నాయని స్థలం సరిపోవటం వాతావరణ పరిస్థితి అనుకూలంగా లేకపోవడం తదితరుల కారణాల వల్ల నిలిపిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. తిరిగి ప్రకటించేంతవరకు నర్సంపేట మార్కెట్ మొక్కలు. తీసుకురావద్దని. రైతులను కోరారు